ప్రభాత జయభేరి
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
15-04-2024
సోమవారం
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
సంపుటి : 01 | సంచిక : 239 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889

# మాజీ సీఎండీలకు నోటీసులు



**ప్రభాకర్‌రావు, వెంకటనారాయణ, రఘుమారెడ్డి, గోపాల్‌రావుకు జారీ... విద్యుత్తు సంస్థల ప్రస్తుత, మాజీ డైరెక్టర్లు, సీఈలకు కూడా..**
**ఇంధన శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్‌కూ నోటీసులు!**
**ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు, యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్ల నిర్ణయాల్లో పాత్రపై వివరణ కోరిన జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్**
**అధికారుల వంతు ముగిశాక ప్రజాప్రతినిధులకూ పిలుపు.. కేసీఆర్, జగదీశ్‌రెడ్డికీ ఇచ్చే అవకాశం**

...మిగతాది 2 లో



## ఉప ఎన్నికకు సిద్ధం కావాలి

### మాజీ మంత్రి రాజయ్యకు కేసీఆర్ సూచన

**జయభేరి, హైదరాబాద్ :**
స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బాధ్యతలను అప్పగించి.. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. ఎర్రవల్లిలోని నివాసంలో కేసీఆర్‌ను రాజయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.
వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని రాజయ్యకు కేసీఆర్ సూచించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కడియం శ్రీహరిపై అనర్హత వేటు ఖాయమన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదన్నారు. కడియం, దానం, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉప ఎన్నికకు సిద్ధంగా ఉండాలని రాజయ్యకు కేసీఆర్ సూచించారు.

...మిగతాది 2 లో

...మిగతాది 2 లో




## జహీరాబాద్ ఆదరించేది ఎవరినో

...మిగతాది 3 లో



## అంబేద్కర్ జయంతి వేడుకలు

...మిగతాది 4 లో



## ఈ తప్పులు చేస్తే ప్రయోజనం ఉండదు

## వీక్షణకు టిక్కెట్ల విక్రయం

### వీఐపీ టిక్కెట్ ధర రూ.10 వేలు.!



**జయభేరి, భద్రాద్రి :**
భద్రాద్రిలో సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. అయితే కల్యాణాన్ని వీక్షించేందుకు టిక్కెట్ల విక్రయం ప్రారంభమైంది. వీఐపీ టిక్కెట్ విలువ రూ.10 వేలుగా నిర్ణయించారు.
దక్షిణ భారతదేశ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రిలో సీతారాముల కల్యాణానికి చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సాక్షాత్తు ఆ సీతారాములు నడయాడిన చారిత్రిక నేపథ్యం కలిగిన ప్రాంతంలో నిర్మితమైన దేవాలయం కావడంతో ఇక్కడ జరిపే శ్రీరామ కల్యాణానికి విశిష్టత నెలకొంది. తెలంగాణలో ప్రాముఖ్యం కలిగిన దేవాలయాల్లో భద్రాద్రి రామాలయం మొదటిది కావడంతో ప్రతియేటా ఇక్కడ జరిగే కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నెల 17వ తేదీన వైభవంగా జరిగే ఉత్సవానికి ఇప్పటికే గోటి తలంబ్రాలు సిద్ధమవుతుండగా భక్తుల వీక్షణకు కావాల్సిన దర్శన టిక్కెట్లను ఆలయ నిర్వాహకులు నేటి నుంచి అందుబాటులోకి తెచ్చారు.
సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరి నుంచి వీక్షించాలని కోరుకునే భక్తులకు దేవాలయ కమిటీ టిక్కెట్ ను నిర్ణయించింది. రూ.10 వేలు, రూ.5 వేలుగా ఈ టిక్కెట్ రుసుమును నిర్ణయించారు. మిథుల మండపానికి అత్యంత సమీపంలోనే ఈ టిక్కెట్ల వీక్షకులు కూర్చునే

...మిగతాది 2 లో



## రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే..

### కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి: కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్:**
రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆ మహనీయుని ఆశయాల దిశగా అందరం ముందుకు సాగుదామన్నారు. తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతకు కేసీఆర్ ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే లక్షలాది మందిని సమీకరిస్తూ 14 ఏండ్లపాటు తెలంగాణ పోరాటాన్ని కేసీఆర్ నాయకత్వంలో కొనసాగించామని, ప్రజా పోరాటంతోనే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో, అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు పదేండ్లు తమ ప్రభుత్వం పనిచేసిందని చెప్పారు.
విద్యతోనే వికాసం వస్తుందని, వికాసంతోనే ప్రగతి వస్తుందని, ప్రగతి తోనే సమానత్వం వస్తుందన్న అంబేద్కర్ ఆలోచనతో 1022 గురుకులాలు ఏర్పాటు

...మిగతాది 2 లో

## రూ.1500కోట్ల వడ్ల కుంభకోణం



- రేవంత్ సర్కార్ అవినీతికి పరాకాష్ట
- తెలంగాణ నెత్తిపై కాంగ్రెస్ అవినీతి కత్తి
- డబుల్ 'ఆర్' ట్యాక్స్ లో ఫస్ట్
- ఆరు గ్యారెంటీలలో లాస్ట్
- కాంగ్రెస్ అంటేనే ఫాదర్ ఆఫ్ కర్ప్షన్
- కాంగ్రెస్ హస్తం అవినీతి నేస్తం.
- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్14 :**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1500కోట్ల వడ్ల కుంభకోణానికి పాల్పడిందని ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్ లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ అవినీతి పై ఈడీ, ఐటీ లకు పిర్యాదు చేస్తానని వెల్లడించారు. గోదాముల్లో నిలువ ఉన్న ధాన్యాన్ని గ్లోబల్ టెండర్లు పిలిచి రూ 1600 కు చొప్పున కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మిందన్నారు.ఈ మొత్తం వ్యవహారం లో రూ 1450 కోట్ల కుంభకోణం జరిగిందని ఆయన తెలిపారు. రేవంత్ సర్కార్ అవినీతికి పరాకాష్ట అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ నెత్తిపై కాంగ్రెస్ అవినీతి కత్తి వేలాడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. డబుల్ 'ఆర్' (రాహుల్‌రేవంత్ రెడ్డి) ట్యాక్స్ వసూళ్ళలో లో ఫస్ట్ ఉన్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో లాస్ట్ ఉందని ఆయన ఎద్దేవా చేశారు. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ కాదు. ఇండియన్ నేషనల్ కర్ప్షన్ పార్టీ. జలయజ్ఞం,2జీ,

...మిగతాది 2 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## రూ.1500కోట్ల వడ్ల కుంభకోణం

భూపందారాలు, ఆగస్టా, కోల్ ఇలా పంచభూతాలను బోంచేసిన పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్, అవినీతి రెండూ రాహుకేతువులు లాంటివి. కాంగ్రెస్, కర్పెక్షన్ కవల పిల్లలు. కాంగ్రెస్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చింది. తెలంగాణ ప్రజలను గాలికొదిలేసింది. పైసా కమావో బాట పట్టింది. కాంగ్రెస్ అంటేనే ఎలెక్షన్, సెలక్షన్, కలెక్షన్. ఆరు గ్యారెంటీలు బుట్ట దాఖల య్యాయి. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను గోతిలో పాటిపెట్టారు. స్కీములు నిల్, స్కాములు ఫుల్. బీ ఆర్ ఎస్ హయాంలో వడ్లు దేశమంతా ఎగుమతి అయితే కాంగ్రెస్ తెలంగాణ నుంచి ఓట్ల కోసం కోట్లాది రూపాయల నోట్లు ఎక్స్ పోర్ట్ చేస్తున్నది. అవినీతి పాఠాల్లో కాంగ్రెసుకే ఫస్ట్ మార్క్. ఏ ఫర్ ఆదర్శ్. బీ ఫర్ బోఫోర్స్. సీ ఫర్ కామన్ వెల్త్ స్కామ్, డీ ఫర్ దేవాస్ యాంత్రిక్స్ ఇలా ఏ టూ జెడ్ కాంగ్రెస్ కరప్షన్ కహానీలే. బోఫోర్స్ గన్నులు, టాటా ట్రక్కులు, ఆగస్టా హెలీ కాప్టర్లు ఇలా అన్నింట్లో కాంగ్రెస్ అవినీతే నిత్య దర్శనం. అవినీతి అమీబా కాంగ్రెస్. కాంగ్రెస్ డీ.ఎన్. ఏ లోనే కరప్షన్ ఉంది. కాంగ్రెస్ పుట్టిన తరువాతే అవినీతి పుట్టింది. అందుకే ఒక పథకం ప్రారంభం కాక ముందే దానిలో ఎంత దోచుకోవచ్చో కాంగ్రెస్ నాయకులకు అవినీతి అంచనాలు ఉంటాయి.కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు,మంత్రులు, పీసీసీ అధ్యక్షులుఇలా కాంగ్రెస్ కండువా కప్పుకున్న ప్రతీ ఒక్కరూ కరప్షన్ కింగ్ లే. ప్రపంచంలో దేనికైనా రేట్ పెట్టి కొనగలిగే శక్తి ఒక్క కాంగ్రెస్ కే ఉంది. బార్డర్ లో సైనికులు ఉపయోగించే గన్నుల నుంచి పార్లమెంట్ లో ఎంపీల వరకూ కొన్న చరిత్ర కాంగ్రెస్ ది. కాంగ్రెస్ అధినేత లు, యువనేతల అవినీతి కి పరాకాష్ట నేషనల్ హెరాల్డ్ కేసు. కాంగ్రెస్ పాలకులు అధికార, ధన,పదవీ దాహం తీర్చుకున్నారు తప్ప ప్రజల దాహం తీర్చలేదు. కాంగ్రెస్ ఇప్పుడు రాజకీయంగా జాతీయ పార్టీ కాదు. వచ్చిన ఓట్ల ప్రకారం కొంచెం పెద్ద సైజ్ ప్రాంతీయ పార్టీ మాత్రమే. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ, ముంబై నుంచి నార్త్ ఈస్ట్ దాకా అవినీతి ని విస్తరించడంలో మాత్రం కాంగ్రెస్ ముమ్మాటికీ జాతీయ పార్టీనే. అవినీతి డిక్షనరీలో మొబిలైజేషన్ అడ్వాన్సులు,క్విడ్ ప్రోకో వంటి పదాలను పరిచయం చేసిందే కాంగ్రెస్ అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.రాష్ట్రం లో స్కీం ల పాలన పోయి స్కాం ల పాలన వచ్చిందన్నారు. ఢిల్లీ కి కప్పం చెల్లించేందుకు రేవంత్ అక్రమ దందాలు చేయడంలో బిజీగా ఉన్నారు. నాలుగు నెలల్లోనే నలు దిక్కులా ల్యాండ్ స్కాం లు చేశారు.అవి ఒక్కొక్కటిగా త్వరలోనే వెలుగు చూస్తాయి. కేంద్రం లో బీజేపీ రాష్ట్రం లో కాంగ్రెస్ దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నాయి. కాంగ్రెస్ అవినీతి పుట్ట ..వాళ్ళు నీతి గురించి మాట్లాడతారా?.

రేవంత్ నెంబర్ వన్ కరప్ట్ సీఎం.చెప్పేది ఒకటి చేసేదొకటి. ఆర్ టీ ఐతో అప్పుడు బ్లాక్ మేయిల్ చేశాడు. ఇపుడు ఏకంగా సీఎం పదవిని బ్లాక్ మెయిల్ దందా ల కోసం వాడుకుంటున్నాడు. మంత్రులకు అవినీతి చేసుకోవచ్చని పూర్తి స్వేచ్చను ఇచ్చాడు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ హై కమాండ్ కు డబ్బు సమకూరుస్తా అన్నందుకే రేవంత్ కు సీఎం పోస్టు వచ్చింది. కేసీఆర్ హయం లో అభివృద్ధి సంక్షేమం జోడెడ్లలా నడిచాయి. కనుకే ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు తేగలిగాం. సొంత ఇంటిని చక్కదిద్దినట్టు కేసీఆర్ పదేళ్ల లో తెలంగాణ ను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. కేసీఆర్ సాహసం తో ప్రణాళికలు వేసి కరెంటు భాధలు తీర్చారు. తాగునీళ్ల తండ్లాటకు సాగు నీళ్ల కష్టాలకు ముగింపు పలికారు. పదేళ్ల పాటు కేసీఆర్ పడ్డ కష్టం తో తెలంగాణ ఓ దారినపడ్డది. దేశమంతా తెలంగాణ అభివృద్ధి మోడల్ ను చర్చించుకునే స్థాయికి వెళ్ళింది. రైతు బంధును ఐక్య రాజ్యసమితి కూడా ప్రశంసించింది.తెలంగాణ నీళ్ల కష్టాలు తీర్చారని తలపండిన నిపుణులు మెచ్చుకున్నారు. దార్శనికుడి సంకల్పం తో ఓ దారిన పడ్డ తెలంగాణ కాంగ్రెస్ చేతిలో పడి దగా పడ్డది.

అధికారం లోకి వస్తే చాలు అన్నట్టుగా కాంగ్రెస్ అమలు కు సాధ్యం కాని హామీలు ఇచ్చి గద్దె నెక్కింది. హామీలకు గ్యారంటీలనే ముద్దు పేరు పెట్టి కాంగ్రెస్ మాయ చేసింది. వంద రోజుల్లోనే గ్యారంటీలను అమలు చేస్తామని నమ్మ బలికి నయ వంచన కు పాల్పడింది. కొత్త స్కీం లు తేవడం దేవుడెరుగు కేసీఆర్ స్కీం లు ఒక్కొక్కటిగా ఖతం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు పేదల నోట్లో మట్టి కొడుతున్నారు. కాంగ్రెస్ మోసాలకు ఈ నాలుగు నెలల్లో ఎక్కువగా నష్టపోయింది రైతులే. రేవంత్ రెడ్డి రైతుల పాలిట రాబందు లా మారారు. ప్రజలు తమ చేతిలో మోసపోతుంటారని సీఎం కాకముందు చెప్పిన రేవంత్ రెడ్డి ఆ మాటలను అక్షరాల అమలు చేస్తున్నారు. రైతు భరోసా నుంచి పంటలకు బోనస్ వరకు రేవంత్ వన్నీ బోగస్ మాటలే. ఈ నాలుగు నెలల్లో రైతులు కంటినిండా నిద్ర పోయిన రోజులు లేవు. పంటను ఎలా దక్కించుకోవాలన్న పరేషాన్ లోనే రైతులు తమ సమయమంతా గడిపారు. ఎండిన పంటలతో భాధ పడ్డ రైతులు ఓ వైపు బాధపడుతుండగానే పండిన పంటలను సరైన మద్దతు ధరకు ప్రభుత్వం కొంటుందా అనే అనుమానాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయక పోవడం తో రైతులు అడ్డీకి పావుశేరు లా ప్రైవేటు వారికి పంటను అమ్ముకుంటున్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎపుడైనా ఇలా జరిగిందా రైతులు ఆలోచించాలి. మద్దతు ధరకు 500 రూపాయలు బోనస్ కలిపి ఇస్తామని చెప్పి మద్దతు ధరను కూడా రేవంత్ ప్రభుత్వం ఇవ్వడం లేదు. రైతుల పంటలకు మద్దతు ధర ఇవ్వని కాంగ్రెస్ కు రైతుల మద్దతు అవసరమా?.బోనస్ పై మాట తప్పిన కాంగ్రెస్ ను బొంద పెట్టాలా వద్దా?.

పార్లమెంటు ఎన్నికలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సురుకు పెట్టేందుకు వచ్చిన మంచి అవకాశం. వట్టి మాటలతో వ్యవసాయాన్ని ముంచిన కాంగ్రెస్ ను ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అనే ఆయుధం తో ముంచాల్సిందే. నోరు తెరిస్తే బూతులు మాట్లాడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల గురించి మాట్లాడే తీరిక లేదు. ఈ సీఎం కు ఢిల్లీ కి పంపే ధన సేకరణ ధ్యాసే తప్ప ధాన్యం సేకరణ మీద లేదు. నిరుద్యోగులను, ఉద్యోగులను ,మహిళలను అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిందే. పార్లమెంటులో బీ ఆర్ ఎస్ ఎంపీ లుంటేనే తెలంగాణ కు భరోసా. తెలంగాణ హక్కుల గురించి ఢిల్లీ లో గళమెత్తేది బీ ఆర్ ఎస్ మాత్రమే. బీజేపీ పదేళ్లలో తెలంగాణకు ఉద్ధరించింది ఏమీ లేదు. నలుగురు ఎంపీలు బీజేపీ నుంచి గెలిచినా నయా పైసా పని చేయలేదు.ఢిల్లీ కి వెళ్ళాల్సింది గులాబీ జెండా ..గులాం ల జెండాలు కాదు అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

## వీక్షణకు టిక్కెట్ల విక్రయం

అవకాశాన్ని కల్పించారు. అలాగే శ్రీరామ నవమి రోజున రాముని కల్యాణోత్సవాన్ని ప్రత్యక్షంగా వీక్షించే భక్తులకు ఆన్లైన్ తో పాటు ప్రత్యేక కౌంటర్లలో కూడా టికెట్లను విక్రయిస్తున్నట్లు దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు ఇప్పటికే ప్రకటించారు. రూ. 7,500, రూ.2,500, రూ.2 వేలు, రూ.వెయ్యి, రూ.300, రూ.150 విలువ కలిగిన టికెట్లను ఇప్పటికే భక్తులకు అందుబాటులో ఉంచారు. మిథిలా మండపానికి సమీపంలో ఏర్పాటు చేసిన సీట్లను విలువైన సెక్టార్లను ఉద్దేశించి ఏర్పాటు చేశారు. వీటికి టిక్కెట్లను (రూ.10 వేలు, రూ.5 వేలు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నుంచి విక్రయిస్తున్నారు. 17న జరిగే కళ్యాణంతో పాటు బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కమిషనర్ వివరించారు.

**తపాలా, ఆర్టీసీ ద్వారా తలంబ్రాలు..**

కళ్యాణ మహోత్సవంలో సీతారాముల ఉత్సవ విగ్రహాల మీదుగా పోసిన తలంబ్రాలను భక్తులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. అయితే అలాంటి తలంబ్రాలు మన ఇంటి ముంగిటికే వస్తే ఆ అనుభూతి చెప్పనలవి కాదు. భక్తుల ఇంటి వద్దకే గోటి తలంబ్రాలను పంపిస్తామని ఆర్టీసీ, తపాలా శాఖ ప్రకటించాయి. ఈ సౌకర్యం కోసం ఆర్టీసీ ద్వారా అయితే ఈ నెల 18 వరకు బుక్ చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ రీజియన్లలో 90 లాజిస్టిక్ కేంద్రాల్లో బుకింగ్ సౌకర్యాన్ని ఆర్టీసీ కల్పించింది. అలాగే దేవాదాయ శాఖతో కలిసి తపాలా విభాగం కూడా కల్యాణ తలంబ్రాలను పంపే ఏర్పాట్లు చేసింది. అంతరాలయ అర్చనకల్యాణ తలంబ్రాలకు రూ.450 చెల్లించి ఈ నెల 15లోపు, ముత్యాల తలంబ్రాలకు రూ.150 చెల్లించి ఈ నెల 16 వరకు రాష్ట్రంలోని అన్ని తపాలా కార్యాలయాలకు వెళ్లి చిరునామా ఇచ్చి బుక్ చేసుకోవచ్చని తపాలా శాఖ ప్రకటించింది.



# జహీరాబాద్ ఆదరించేది ఎవరినో

✍ జయభేరి, మెదక్, ఏప్రిల్ 14:




తెలంగాణ, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న నియోజకవర్గం జహీరాబాద్. 2009లో ఏర్పడిన జహీరాబాద్ నియోజకవర్గంలో ఈ సారి పొలిటికల్ హీట్ కాస్త ఎక్కువగానే కనిపిస్తోంది. బీసీలు, లింగాయత్లు ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఈ సారి ఫలితం ఎలా ఉంటుందనే ఆసక్తి ఉత్కంఠ రేపుతోంది. నియోజకవర్గంలో తొలిసారి కాంగ్రెస్ గెలిస్తే, మిగిలిన రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీయే గెలిచింది. ఐతే ఈ మూడు సార్లు లింగాయత్ నాయకులే విజయపతాకం ఎగరేయడం... తాజా ఎన్నికల్లో ఫలితం ఎలా ఉంటుందనే ఉత్కంఠ రేపుతోంది.జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలోని జుక్కల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డితోపాటు సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్, ఆందోల్, జహీరాబాద్ నియోజకవర్గాలు ఈ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయి. ఇందులో కొన్ని నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. ఐతే గత రెండు ఎన్నికల్లోనూ ఈ నియోజకవర్గంలో విజయం కారు పార్టీనే వరించింది. ఐతే ఈ సారి సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ కొద్దిరోజుల క్రితమే సొంత పార్టీకి గుడ్బై చెప్పేశారు. ఆ వెంటనే బీజేపీలో చేరి.. కమలం కండువా కప్పుకున్న రోజునే టికెట్ దక్కించుకున్నారు. ఇక కాంగ్రెస్ తరపున మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్కే టికెట్ ఖరారైంది. సిట్టింగ్ ఎంపీ హ్యాండివ్వడంతో బీఆర్ఎస్ పార్టీ.. అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలోకి వచ్చిన గాలి అనిల్కుమార్ను బరిలోకి దింపుతోంది.జహీరాబాద్ నియోజకవర్గంలో మొత్తం 14 లక్షల 98 వేల 666 ఓట్లు ఉన్నాయి. వీరిలో ఎక్కువ శాతం మున్నూరు కాపు, లింగాయత్లే ఉన్నారు. 2019లో 69.69 శాతం పోలింగ్ నమోదవగా, లింగాయత్ సామాజికవర్గానికి చెందిన బీ.బీ.పాటిల్ ఎంపీగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గంలో ఆసక్తికర ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ నాలుగు చోట్ల, బీఆర్ఎస్ రెండు చోట్ల బీజేపీ ఒక చోట గెలిచాయి.

ఇక ఈ నియోజకవర్గం పరిధిలో కామారెడ్డి నుంచి సీఎం రేవంత్రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఇద్దరిని ఓడించిన బీజేపీ నేత వెంకట రమణారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక ఫలితాలను విశ్లేషిస్తే ఏడు నియోజవర్గాల్లో మొత్తం ఓట్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య స్వల్ప తేడా మాత్రమే కనిపిస్తోంది. ఇక మూడో స్థానంలో ఉన్న బీజేపీ.. కాంగ్రెస్, బీఆర్ఎస్లకు వచ్చిన ఓట్లలో సగం కూడా తెచ్చుకోలేకపోయింది. ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి 5 లక్షల 47 వేల 10 ఓట్లు వచ్చాయి. అదే విధంగా బీఆర్ఎస్కి 5 లక్షల 29 వేల 547 ఓట్లు పడ్డాయి. ఇక బీజేపీకి లక్ష 71 వేల 100 ఓట్లు పోలయ్యాయి.పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాటిచ్చినట్లే మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్కి టికెట్ ఇచ్చింది. నారాయణ్ఖేడ్ నుంచి ఎమ్మెల్యేగా పార్టీ టికెట్ ఇచ్చినా, ఎంపీగా పోటీ కోసం ఆ సీటును వదులుకున్నారు సురేశ్ షెట్కార్. అంతేకాకుండా మాటపై నిలబడి నారాయణఖేడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకున్నారు. 2009లో జహీరాబాద్ తొలి ఎంపీగా గెలిచిన సురేశ్ షెట్కార్ లింగాయత్ సామాజికవర్గానికి చెందిన వారు కావడం.. ఆ వర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో ఆశలు పెట్టుకుంటోంది కాంగ్రెస్.ఇక గత రెండు సార్లు కారు గుర్తుపై గెలిచిన ఎంపీ బీ.బీ.పాటిల్ ఈ సారి కమలం గుర్తును ఎంచుకున్నారు. ఈయన కూడా లింగాయత్ సామాజికవర్గ నేతే.. దీంతో గత రెండుసార్లు గెలిపించిన ఓటర్లు.. ఈ సారి ఆదరిస్తారనే ధీమా కనబరుస్తున్నారు. ఐతే అసెంబ్లీ ఎన్నికల్లో మూడోస్థానంలో నిలిచిన బీజేపీ.. మిగిలిన రెండు పార్టీలను వెనక్కి నెట్టి ప్రథమ స్థానం దక్కించుకోవడం ఎలా అన్నదే సందేహాలు రేకెత్తిస్తున్నది. ప్రధాని మోదీ ఇమేజ్తోపాటు కేంద్ర ప్రభుత్వ పని తీరుతో జహీరాబాద్లో కాషాయ జెండా ఎగరేస్తానని అంటున్నారు బీ.బీ. పాటిల్.కాంగ్రెస్, బీజేపీ ఆశలు అలా ఉంటే.. గత రెండుసార్లు వరుస విజయాలు సాధించిన బీఆర్ఎస్.. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తోంది. ఎంపీ బీ.బీ.పాటిల్ పార్టీని వీడినా.. సంస్థాగతంగా తమ పార్టీకే బలం ఉందని నమ్ముతున్న బీఆర్ఎస్ పక్కా వ్యూహంతో ఎన్నికల ప్రణాళిక రచిస్తోంది. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన గాలి అనిల్కుమార్కు టికెట్ ఇచ్చింది. మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందిన అనిల్కుమార్... అసెంబ్లీ ఎన్నికల ముందువరకు కాంగ్రెస్లో ఉండేవారు. ఆ ఎన్నికల్లో పోటీకి అనిల్కుమార్కు అవకాశం ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ లో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీలోనూ అనిల్కుమార్ అభిమానులు ఉంటారనే ఆలోచనతో... కాంగ్రెస్ ఓటును చీల్చవచ్చనే ఉద్దేశంతో అనిల్కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది బీఆర్ఎస్.జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో లింగాయత్లతో సమానంగా మున్నూరు కాపు సామాజిక వర్గం ఓట్లు ఉంటాయి. బీజేపీ, కాంగ్రెస్ లింగాయత్ నేతలకు అవకాశం ఇవ్వడం ద్వారా ఆ వర్గం ఓట్లు చీలిపోయే చాన్స్ ఉందని భావిస్తోంది బీఆర్ఎస్. లింగాయత్ ఓట్లు చీలితే మున్నూరుకాపు ఓట్ల బలంతో జహీరాబాద్లో గులాబీ జెండా ఎగరేయొచ్చనే వ్యూహంతో అనిల్కుమార్ను బరిలోకి దింపింది గులాబీ పార్టీ.మొత్తానికి జహీరాబాద్ గడ్డపై మూడు పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. ప్రధానంగా ఏ రెండు పార్టీల మధ్య పోటీ ఉంటుందంటే చెప్పలేని పరిస్థితి ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు సీట్లు దక్కించుకున్న కాంగ్రెస్కు స్వల్ప ఆధిక్యం కలవరపెడుతుండగా, మూడు ఎమ్మెల్యే స్థానాలు గెలిచినా...ప్రస్తుతం పార్టీలో జరుగుతున్న పరిణామాలతో బీఆర్ఎస్ డిఫెన్స్లో పడిపోయింది. ఇక ఈ రెండు పార్టీలను వెనక్కి నెట్టి బీజేపీ ముందుకు దూసుకొస్తుందా? అంటే అదీ చెప్పలేదని పరిస్థితి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మొత్తం పోలైన ఓట్లలో మూడో వంతు ఓట్లు కూడా సాధించలేకపోయిన బీజేపీ.. ఈ ఎన్నికల నాటికి ఎలాంటి మార్పు తీసుకొస్తుందనే సందేహం వ్యక్తమవుతోంది. మొత్తానికి మూడు పార్టీలు నువ్వానేనా అన్నట్లు తలపడుతుండటం హీట్ పుట్టిస్తోంది.

## మాజీ సీఎండీలకు నోటీసులు

యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్కేంద్రాల నిర్మాణంతో పాటు ఛతీస్ ఘడ్ విద్యుత్తు కొనుగోలు ఒప్పందంపై నిర్ణయాల్లో భాగస్వాములైన ప్రస్తుత, మాజీ అధికారులకు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ ఆదివారం నోటీస్లు జారీ చేసింది. ఆ నిర్ణయాల్లో వారి పాత్రపై రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని, అభిప్రాయాలను తెలియజేయాలని కోరింది. కాంపిటీటివ్ బిడ్డింగ్కు బదులుగా నామినేషన్ల ప్రాతిపదికన.. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్కేంద్రాల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడం, ఛతీస్ ఘడ్ డిస్కంల నుంచి 1000 మెగావాట్ల విద్యుత్తు కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల రాష్ట్ర ఖజానాకు జరిగిన నష్టంపై న్యాయ విచారణ జరపడానికి.. పాట్నా హైకోర్టు రిటైర్డ్ సీజే ఎల్.నరసింహారెడ్డిని 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ'గా నియమిస్తూ గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ నోటీసులు అందుకున్న వారిలో.. ఇంధన శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి అరవింద్కుమార్, ట్రాన్స్కో, జెన్కో మాజీ సీఎండీ డి.ప్రభాకర్ రావు, టీఎస్ఎస్పీడీసీఎల్ మాజీ సీఎండీ జి.రఘుమారెడ్డి, టీఎస్ఎన్పీడీసీఎల్ మాజీ సీఎండీలు కె.వెంకటనారాయణ, ఎ.గోపాల్ రావుతో పాటు ఆయా విద్యుత్ సంస్థల మాజీ, ప్రస్తుత డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు, ఇతర అధికారులు ఉన్నట్టు సమాచారం. అలాగే.. నామినేషన్లపై యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల నిర్మాణం పనులను దక్కించుకున్న బీహెచ్ఈఎల్ సంస్థ ప్రస్తుత, మాజీ ఉన్నతాధికారులతో పాటు ఛతీస్ ఘడ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ మాజీ, ప్రస్తుత ఉన్నతాధికారులకు సైతం కమిషన్ నోటిసులు జారీ చేసినట్టు తెలిసింది. ఆదివారం సెలవు కావడంతో సోమవారం నుంచి వీరికి నోటిసులు అందనున్నాయి. అలాగే.. ఈ వ్యవహారాల్లో భాగస్వాములైన వ్యక్తులు, సంస్థల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు సోమవారం బహిరంగ ప్రకటనను సైతం కమిషన్ జారీ చేయనుంది. వారంతా స్వచ్ఛందంగా తమ వద్ద ఉన్న సమాచారాన్ని కమిషన్కు రాతపూర్వకంగా అందించడానికి వీలు కల్పించనుంది. అవసరమైతే బహిరంగ విచారణకు రావాలని వారిని పిలిపించనుంది. న్యాయ విచారణలో భాగంగా తొలి దశలో ప్రస్తుత, మాజీ ఉన్నతాధికారులకు మాత్రమే నోటిసులు జారీ చేయాలని కమిషన్ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అవసరమైతే వారిని కమిషన్ ముందు క్రాస్ ఎగ్జామినేషన్కు హాజరు కావాలని పిలిచే అవకాశం ఉంది. వీరందరినీ విచారించిన అనంతరం లభించే సమాచారం ఆధారంగా.. తదుపరి దశలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డికి సైతం నోటిసులు జారీ చేసే అవకాశాలున్నాయి. ప్రస్తుత, మాజీ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులకు సైతం నోటిసులు జారీ చేసి విచారిస్తామని ఇటీవల జస్టిస్ ఎల్.నరసింహా రెడ్డి మీడియాకు తెలిపారు. 100 రోజుల్లోగా నివేదికను సమర్పించాలని ప్రభుత్వం గడువు విధించడంతో న్యాయ విచారణ ప్రక్రియను కమిషన్ వేగిరం చేసిందని.. వారం రోజులుగా కసరత్తు చేసి బాధ్యులైన అధికారులను, మాజీ అధికారులను గుర్తించిందని జెన్కో వర్గాలు తెలిపాయి. ఛతీస్ ఘడ్ విద్యుత్ ఒప్పందం రాష్ట్రానికి గుదిబండగా మారనుందని.. ఒప్పందాన్ని ఆమోదించరాదని కోరుతూ నాటి రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్కుమార్ 2016 డిసెంబరులో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) కి లేఖ రాశారు. దీంతో ఆగ్రహానికి గురైన నాటి ప్రభుత్వం ఆయన్ను మరుసటి రోజే ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్గా బదిలీ చేసింది. తాజాగా ఆయనకు సైతం విచారణ కమిషన్ నోటిసులు జారీ చేయడంతో ఆయన ఇవ్వనున్న వివరణ నాటి ప్రభుత్వంలోని పెద్దలకు, అధికారులకు ఇబ్బందికరంగా మారే అవకాశముందని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే..

చేసుకున్నామని తెలిపారు. వాటినుంచి బయటకు వచ్చిన లక్షల మంది భవిష్యత్ తెలంగాణ పౌరులు నేడు అనేక ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్నారని వెల్లడించారు. వీరంతా జీవితంలో పైకి వచ్చినప్పుడు సమాజంలో అసమానతలు తొలగిపోతాయన్నారు. గురుకులాల్లో చదువుకున్న పిల్లలు అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తారని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనను గౌరవించుకున్నామని తెలిపారు. తాము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు విప్లవం అని కేసీఆర్ ఆనాడే చెప్పారన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్కే సాధ్యమైందని తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. ఆరోజు మహాత్మ గాంధీతో పోల్చి చూడదగిన గొప్ప నాయకుడన్నారు. బడుగు బలహీన వర్గాలు, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం చేసినా.. అవన్నీ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని పేర్కొన్నారు. వందకుపైగా దేశాల్లో అంబేద్కర్ను గుర్తుచేసుకుంటారని చెప్పారు. సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని వెల్లడించారు. రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఆ దిశగా అందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.



## న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవం

▸▸ అధ్యక్షులు దూడల విష్ణు గౌడ్

▸▸ ప్రధాన కార్యదర్శి పాము నాగరాజు

✍ జయభేరి, మేడిపల్లి :



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ న్యూ అంబేద్కర్ నగర్ కాలనీలో కాలనీ వాసుల సలహాదారులు కాలనీ పెద్దమనుషుల ఆధ్వర్యంలో కాలనీ కమిటీ వేయడం జరిగింది. ఈ మేరకు అధ్యక్షులుగా దూడల విష్ణు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పాము నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులను కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం అధ్యక్షులు దూడల విష్ణు గౌడ్ మాట్లాడుతూ.. ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ.. కాలనీ సంక్షేమానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దమనుషులు, సలహాదారులు, కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు. ముఖ్య సలహాదారులుగా ఎండి అఫ్జల్, గౌడిశాల శ్రీనివాస్ గౌడ్, ఆదిమూలం కరుణాకర్, గోదా మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలోజు యాదగిరి చారి, కోశాధికారిగా దేశపాక నరసింహ, కార్యవర్గ సభ్యులు వంగల నరసింహ, ధర్మపురి అరవింద్, లక్కాకుల ప్రభాకర్, బాబురావు, ఖమ్మం పార్టీ అశోక్, కాలనీవాసులు అంబాల మచ్చ గిరి గౌడు, నరేష్, మహేందర్ లు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ పరిధిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిధి గా హాజరైన మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి
- డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ మనకు ప్రసాదించిన గొప్ప వరం రాజ్యాంగం- బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్
- అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన తుంగతుర్తి రవి


**జయభేరి, మేడిపల్లి :**

భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని పిర్జాగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ గణేష్ నగర్, కాటేపాక యువసేన ఆధ్వర్యంలో మేడిపల్లి బొడ్రాయి, నివాళులర్పించారు కాచివానిసింగారం తదితర ప్రాంతాలలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా భారతీయులకు లభించిన గొప్ప వరం రాజ్యాంగమని, రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన వజ్రాయుధం "ఓటు హక్కు" అని అలాంటి ఓటు హక్కును ప్రజలు దుర్వినియోగం చేయకుండా నికార్సైన, నిజాయితీపరులైన,ప్రజా సేవకులకు మాత్రమే ఓటు వేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిళుతుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని.. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని మేడిపల్లి వీరాంజనేయ స్వామి గుడి దగ్గర ఓం శ్రీ గురు ధర్మ శాస్త్ర సేవా సమితి ఆధ్వర్యంలో చేసిన అయ్యప్ప స్వామి పడి పూజకి కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిధులుగా పాల్గొని తీర్థ ప్రసాదలను అందుకోవటం జరిగింది.






ఏప్రిల్ 14 దళిత బహుజన అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు, అస్తిత్వఉద్యమాలకు దశ,దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డా. బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్లోని వెస్ట్ క్రాంతి కాలనీ అశోషియేషన్ ఆధ్వర్యంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తీశ్వర్, కళ్యాణ్,క్రి ష్ణయ్య గౌడ్, రాఘవేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శివరాజు, నర్సింహులు, తిరుమలేష్, యాదయ్య, విజయ్ నాయక్, మల్ల రెడ్డి, మోహన్ రెడ్డి, మధు, శ్రీనివాస్, పాండు గౌడ్, నాని, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**జయభేరి, మేడిపల్లి**



# ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

- నివాళులర్పించిన చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి



**జయభేరి, మేడ్చల్ :**

ప్రపంచ మేధావి,దార్శనికుడు,భారతరాజ్యాంగనిర్మాతడాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గుండ్లపోచంపల్లి చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి చౌరస్తా లోని 26 అడుగుల అంబేద్కర్ విగ్రహానికినాయకులుపూలమాలలు వేసినివాళులర్పించారు.ఈసందర్భంగా మద్దుల లక్ష్మీశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లోఅగ్రగణ్యుడు,మహోన్నతుడుఅంబేద్కర్ అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి, ఆర్థిక సంస్కర్తగా ప్రపంచంలోనే గొప్ప పేరును సంపాదించుకున్న మహోన్నతవ్యక్తిఅంబేద్కర్ అని ప్రతిఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లోనడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రభాకర్, విగ్రహదాత మాజీసర్పంచ్ భేరి ఈశ్వర్, మాజీసర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు,దళితసంఘాలనాయకులుతదితరులుపాల్గొన్నారు.

# డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహనికి ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహానీయుడు అంబేద్కర్ అని ఎమ్మెల్యే కొనియాడారు. భారత రత్న, భారత రాజ్యాంగ శిల్పి, విద్యావేత్త, రాజ్యాంగ రూపకర్త, మొట్ట మొదటి కేంద్ర న్యాయశాఖా మంత్రి, దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహా నేత, అణగారిన వర్గాల ఆశా జ్యోతి డా. బి.ఆర్.అంబేద్కర్"జయంతి సందర్భంగా నియోజకవర్గం లోని పలు డివిజన్లు ఉప్పల్ X రోడ్, చిలుకానగర్ బీరప్పగడ్డ చౌరస్తా, హబ్సిగూడా చౌరస్తా, నాచారం జాన్సన్ గ్రామర్ స్కూల్, నాచారం విలేజ్, ఎర్ర గుంట మల్లాపూర్ వార్డ్ ఆఫీస్, దుర్గ నగర్, ఇసీఎల్ X రోడ్, BJR కాలనీ -జమ్మిగడ్డ, కుషాయిగుడా ఇండస్ట్రీయల్ ఏరియా, కాప్రా సాయిరాం నగర్ కాలనీ, సాయిబాబా నగర్, పలు ఏరియాలలో ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసీ నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమం లో చిలుకానగర్ కార్పొరేటర్ & స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, నాచారం కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు

**జయభేరి, కూకట్పల్లి :**

మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్పల్లి నియోజకవర్గంలోని 114వ డివిజన్లో కార్పొరేటర్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి. అంబేద్కర్ జయంతి సందర్భంగా వారు అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బానిస బతుకుల విముక్తి కోసం, దేశాలెన్నో తిరిగి, శాస్త్రాలెన్నో చదివి, మానవత్వపు విలువలు పెంచేలా, మత తత్వానికి హద్దులు చెరిపేలా రాజ్యాంగ రచనతో నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు, దేశానికి దిక్సూచి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని వారి జయంతి సందర్భంగా ఇవే ఘన నివాళులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, సీనియర్ నాయకులు సాయిబాబా చెద్దిరి, పాత్తూరి గోపి, కట్ట నర్సింగ రావు, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, జనగాం సురేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సాయి శ్రీనివాస్, వసంత నగర్ సీనియర్ నాయకులు నాగేశ్వర రావు, ఉద్యమకారులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# "అందరి వాడు అంబేద్కర్"

**జయభేరి, హైదరాబాద్ :**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా తుంగతుర్తి బొడ్రాయి సమీపంలో ఉన్న వారి విగ్రహం వద్ద ఘనమైన నివాళులర్పించిన. మాల మహానాడు కేతపల్లి మండల అధ్యక్షుడు మెరుగుమళ్ళ బిక్షం. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచాడని ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్రానికి జవజీవం పోసిందని గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తుందనఅని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొజ్జ సుందర్ తుంగతుర్తి ఎంపిటిసి సూది రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కీర్తి వెంకన్న గౌడ్ మాజీ ఎంపిటిసి మట్టి సాల్మన్ సర్పంచ్ ఎడ్ల రమేష్. గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరెడ్డి సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తి సత్యనారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ పాల్వాయి వెంకటయ్య గాదరి సతీష్ ఉపేందర్ లకపాక శేఖర్ రాములు బిక్షం రాజు గాదరి జంపన్న, లకపాక రాజయ్య శేషు బొప్పని కిషోర్ ఏ డాకుల అశోక్ కోటయ్య వీరయ్య చౌడయ్య నాగయ్య శౌరి జార్జి వెంకటేశం నాయకులు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు..


# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు




**జయభేరి, పార్శి గుట్ట :**

దేశవ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరు కొనియాడుతూ నేడు దళితులు అలగా జనం వెలివేయబడ్డ జనం అన్న మాట నుంచి సమానత్వపు విలువలు కలిగి జీవిస్తున్న ఈ ప్రపంచంలో ఓటు హక్కు నుంచి సమానత్వపు హక్కు ఆర్థిక స్వేచ్ఛ హక్కు కలిగించిన మహనీయునికి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పార్సిగుట్ట చౌరస్తాలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలను పలువురు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్సి గుట్టలోని అంబేద్కర్ వాదులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 13వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాలొన్ని సమగ్రంగా చర్చించడం జరిగింది. డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్షుడు గడీల జగన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ లగ్గాని సోమేశ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ వారికి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు త్వరలో డివిజన్ పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

**జయభేరి, మేడిపల్లి**



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న బోడుప్పల్ కార్పొరేటర్లు. బోడుప్పల్ నగరపాలకసంస్థ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి జన్మదినం సందర్భంగా కార్పొరేటర్లు 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్, 14వ డివిజన్ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, CA రాజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

**జయభేరి, మేడిపల్లి**



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

✍ జయభేరి, మేడిపల్లి :

కాంగ్రెస్ పార్టీ పథకాలను మెచ్చి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ సహకారంతో, ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి సమన్వయంతో రెండో వార్డు ఇంచార్జ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీలత బద్రు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ధరణి కాలనీ అధ్యక్షులు మంచాల ప్రకాష్, ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్ గౌడ్, కాలనీ సంయుక్త కార్యదర్శులు ఆకుల రాజు, కే శేఖర్ గౌడ్ సంయుక్త కార్యదర్శి పల్సం రవి గౌడ్, చింతం చంద్రశేఖర్, ఇదినూరి యాదవ రెడ్డి, గోపిరెడ్డి కృష్ణారెడ్డి, మెరుగుశ్యామ్ సుందర్ రెడ్డి, మామిడాల రాజిరెడ్డి, రామాంజనేయులు, దూడక యాదగిరి, గుగులోతు రమేష్ నాయక్, మొదలు అనేకమంది పిర్జాదిగూడ రెండో వార్డు నుండి ధరణి కాలనీ ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ ఛేరిక కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధేనియా నాయక్, మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శారద గౌడ్, మహిళా నాయకురాలు నిర్మల పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ వేడుకలు



✍ జయభేరి, మేడ్చల్ :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ వేముల రాములు అన్నాడు. ఆదివారం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాములు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- పేదల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ - ఉప్పల ప్రవీణ్ గుప్తా




✍ జయభేరి, ఏప్రిల్ 14:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ని సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తిగుల్ గ్రామంలో నిర్వహించారు. ఈ వేడుకలకు గజ్వేల్ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జ్ టి. నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి . వెంకట్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఉప్పల ప్రవీణ్ గుప్త, కుదుస్, యువజన కాంగ్రెస్ నాయకులు మనోజ్ , నితీష్‌రెడ్డి, ప్రవీణ్ హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేషంగా కృషి చేశారని వారు కొనియాడారు. అంతే కాకా రాజ్యాంగాన్ని రచించి మన హక్కులు మనకు కల్పించిన నేత అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి - మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు



✍ జయభేరి, ఏప్రిల్ 14 :

మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపల్ పరిధిలోని సింగాయిపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందరికి సమాన కల్పించాలనే ఉద్దేశ్యంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు. అంబేద్కర్ అడుగుజాడల్లో అందరూ నడుచుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కే. సురేష్, స్థానికులు లక్ష్మణ్ రావ్, శ్రీనివాస్, గౌతమ్, సాయి, లకన్, నాగరాజు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ తప్పులు చేస్తే ప్రయోజనం ఉండదు

నడక అనేది ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ కొందరు వాకింగ్ చేసేప్పుడు కొన్ని రకాల తప్పులు చేస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు.

నడక నిస్సందేహంగా ప్రయోజనకరమైనది, సాధారణ వ్యాయామంగా పరిగణిస్తారు. కొన్ని నిమిషాల సరైన నడక మీకు జిమ్ వర్కౌట్ చేసినంత ప్రయోజనాలను అందిస్తుంది. రోజువారీ నడక అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. ఇది సరళమైన వ్యాయామాలలో ఒకటి. కానీ చాలామంది వ్యక్తులు తెలియకుండానే నడిచేటప్పుడు కొన్ని పొరపాట్లు చేస్తారు. దీనిత పూర్తి ప్రయోజనాలను పొందలేరు. మీరు బరువు తగ్గడానికి, హృదయనాళ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి లేదా చురుకుగా ఉండటానికి నడిచినా, ఈ సాధారణ తప్పులను నివారించాలి. మీరు మీ నడక నుండి ఎక్కువ ప్రయోజనం పొందేలా చేస్తుంది.

వాకింగ్ చేసేటప్పుడు చేసే అత్యంత సాధారణ తప్పులలో ఒకటి భంగిమను నిర్లక్ష్యం చేయడం. వంగిన భుజాలు, వంపు తిరిగిన లేదా తప్పుగా పెట్టిన పాదాలు.. మీ వ్యాయామం ప్రభావాన్ని తగ్గిస్తాయి. కాలక్రమేణా అసౌకర్యం, గాయాన్ని కూడా కలిగిస్తాయి. మీ భుజాలను వెనుకకు ఉంచండి, మీ కండరాలను ప్రభావితం కాకుండా చూసుకోవాలి. మీ చూపులను ముందుకు ఉంచండి. ప్రతి అడుగుతో నేలపై మడమ నుండి కాలి వరకు ఉంచండి. ఇది గాయాలను నివారించడంలో సహాయపడటమే కాకుండా, ఇది మరింత కండరాలను బలంగా చేస్తుంది. మెరుగైన మొత్తం వ్యాయామాన్ని అందిస్తుంది. చాలా మంది చేసే మరో తప్పు ఏమిటంటే అంతటా ఒకే, స్థిరమైన వేగంతో నడవడం. మీకు సరైన వేగాన్ని కనుగొనడం ముఖ్యం అయినప్పటికీ, మీ వేగాన్ని మార్చడం మీ శరీరాన్ని సవాలు చేస్తుంది. మీ ఫిట్‌నెస్ స్థాయిని మరింత సమర్థవంతంగా మెరుగుపరచడంలో మీకు సహాయపడుతుంది. బ్రిస్క్ వాకింగ్ మీ హృదయ స్పందన రేటును పెంచుతుంది. కేలరీలను బర్న్ చేస్తుంది. వివిధ కండరాలను బలోపేతం చేస్తుంది. మీ నడకను ఆసక్తికరంగా చేసుకోవాలి. ఇందుకోసం చురుకైన నడక, కాసేపు మెల్లగా నడవడం చేయాలి. మీ నడకకు ముందు శరీరాన్ని వేడెక్కనివ్వాలి. లేదంటే కొన్నిసార్లు కండరాలు పట్టేయవచ్చు. అందుకో చిన్న చిన్న వార్మప్‌లు చేసి నడకకు వెళ్లాలి. ఇలా చేస్తే మీ కండరాలు, గుండె, కీళ్లను వ్యాయామం కోసం సిద్ధం అవుతాయి. మీ కండరాలను సడలించడానికి, క్రమంగా మీ హృదయ స్పందన రేటును పెంచడానికి కొన్ని నిమిషాల డైనమిక్ స్ట్రెచ్‌లు లేదా తేలికపాటి కార్డియోతో మీ నడకను ప్రారంభించండి. అదేవిధంగా మీ నడక పూర్తయిన తర్వాత కూల్ డౌన్, స్ట్రెచింగ్‌తో ముగించాలి. ఇది కండరాల నొప్పిని తగ్గించడంలో, రికవరీని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. మీ పాదరక్షల ఎంపిక మీ నడక అనుభవాన్ని, మొత్తం సౌకర్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది. సరికాని బూట్లు ధరించడం వలన పాదాల నొప్పి, బొబ్బలు వంటి తీవ్రమైన గాయాలకు దారితీయవచ్చు. మీ నడక సమయంలో మీ పాదాలు, కీళ్లను రక్షించడానికి స్థిరత్వాన్ని అందించే వాకింగ్ షూస్ ధరించండి. మీ బూట్లు సరిగ్గా సరిపోతాయని నిర్ధారించుకోండి. నడక, ఇతర రకాల వ్యాయామాలకు సరైన పోషకాహారం అవసరం. సరైన పనితీరు, శక్తి స్థాయిలు, రికవరీ కోసం ఆహారం తీసుకోవాలి. మీ నడకకు ముందు, శక్తి, కండరాలను సంరక్షించే ప్రోటీన్ కోసం కార్బోహైడ్రేట్‌లను కలిగి ఉన్న సమతుల్య భోజనం లేదా చిరుతిండిని తినండి. సుదీర్ఘ నడక సమయంలో, హైడ్రేటెడ్ గా ఉండటానికి వాటర్ బాటిల్ తీసుకుని వెళ్లండి.

# బడుగు.. బలహీన వర్గాలకు చేసిన సేవలు చిరస్మరణీయం

- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట నాయకులు : నక్క ప్రభాకర్ గౌడ్
- అంబేద్కర్ అడుగు జాడల్లో అందరూ నడుచుకోవాలి - తుంకుంట కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి



✍ జయభేరి, ఏప్రిల్ 14:

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపల్ పరిధిలో ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని ఉప్పర్ పల్లి, సింగాయిపల్లి, తుంకుంట, పోతాయి పల్లి, దేవరయాంజాల్, గ్రామాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉమ్మడి శామీర్ పేట్ మేడ్చల్ మండలాల ఎన్నికల ఇంచార్జ్ నక్క ప్రభాకర్ గౌడ్, తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి పౌరుడు తమ హక్కులు పొందాలనే సదుద్దేశంతో బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి అమలు పరచారని పేర్కొన్నారు. అందేవిధంగా బడుగు, బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూధన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మినారాయణ, మాజీ ఉప సర్పంచ్ శంకర్ గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యాదగిరి, మురళి గౌడ్, మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి మురళి గౌడ్, కోశాధికారి నర్సింహ్మారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఓబీసీ సెల్, మైనార్టీ సెల్, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జాఫర్ నాగమణి, జగదీష్‌గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ రామ చంద్ర యాదవ్, అధికార ప్రతినిధి మల్లేష్ యాదవ్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దర్శన్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శేశాంత్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బాల్ రాజు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేష్, వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాబు, మహేష్, బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ప్రదీప్, వేణుగోపాల్ రెడ్డి, బాబు, రాము, మల్లేష్‌గౌడ్, నర్సింగ్ యాదవ్, యాదగిరి, దయానంద, యూత్ కాంగ్రెస్ నాయకులు హేమంత్ సాగర్ యాదవ్, భాను, మధురెడ్డి, రాజేష్, సాయిరాం, జేశ్వంత్, హర్ష రెడ్డి, బాల్ కృష్ణ, సంతోష్, శంకర్, శేఖర్, సంతు, శ్రీను, మురళి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.





పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, రాజీవ్ కల్పలలో 133వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఆదివారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజి గుడా, రాజీవ్ గృహకల్పలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి నాయకులు నల్లవెల్లి శేఖర్, భైరా ఐలయ్య, శింగి రెడ్డీ శ్రీకాంత్ రెడ్డి, గాంధారి లక్ష్మి నారాయణ, కేఎం రెడ్డి, జితేందర్ నాయక్, సాగ్గు శివ కుమార్, కొమ్ముల ప్రశాంత్, గాంధారి అశోక్, నవిన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

✍ జయభేరి, ఘట్కేసర్



పోచారం మున్సిపల్ పరిధిలోని యాదాద్రి ఆక్సిజన్ పార్కులో హెల్తీ సీనియర్ సిటిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన రన్నింగ్ పోటీలలో మొదటి స్థానం సంపాదించిన బిఆర్ఎస్ పార్టి నాయకులు బైరా ఐలయ్య కురుమని శాలువాతో సత్కరించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఆదివారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని యాదాద్రి ఆక్సిజన్ పార్కులో మార్నింగ్ వాక్ లో భాగంగా సికింద్రాబాద్ రైల్వే గ్రౌండ్ లో జరిగిన హెల్తీ సీనియర్ సిటిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన రన్నింగ్ పోటీలలో 5000 మీటర్ల విభాగంలో మొదటి స్థానం సంపాదించిన బిఆర్ఎస్ పార్టి నాయకులు బైరా ఐలయ్య కురుమని శాలువాతో సత్కరించి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమము లో వైస్ చైర్మన్ రెద్య నాయక్, నాయకులు జితేందర్ నాయక్, ఎట్టల్ రెడ్డీ లకన్, గణేష్ మార్నింగ్ వకర్స్ పాల్గోన్నారు.

✍ జయభేరి, ఘట్కేసర్

# కేటీఆర్ మాటలు జాగ్రత్తగా రానీయి


- డమ్మి అభ్యర్థి ఎవరో ప్రజలే తెలుస్తారు
- మేడ్చల్ లో కాంగ్రెస్ పార్టీ కంటే ఒక్క ఓటు ఎక్కువ తెచ్చుకో
- నేను రాజకీయాల నుండి తప్పుకుంటా
- లేకపోతే మల్లారెడ్డితో రాజీనామా చేయిస్తారా
- కేటీఆర్ కు టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ సవాల్



✍ జయభేరి, మేడిపల్లి :


మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హెచ్చరించారు. ఆదివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ డమ్మి అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిందని గ్లోబెల్స్ ప్రచారం చేస్తున్నారని డమ్మి అభ్యర్థి ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. ఇరవై సంవత్సరాల క్రితమే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్ గా ఎన్నికై మూడు పర్యాయాలు జడ్పీ చైర్ పర్సన్ గా పనిచేసిన అనుభవం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిదని మీ పార్టీ తరఫున పోటీచేస్తున్న అభ్యర్థిని కనీసం ఇంటిపక్కనోళ్లు గుర్తుపట్టరని మీ పార్టీ తరఫున పోటి చేయడానికి ఎవరు గతి లేక ముక్కు ముఖం తెలియని అభ్యర్థిని పోటిలో పెట్టిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు.అసలు మాజీ మంత్రి కోడుకు ఎంపీగా పోటి చేస్తానని చెప్పి ఎందుకు తోక ముడిచిండో సమాధానం చెప్పాలని అన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ కంటే బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఓటు ఎక్కువ తెచ్చుకున్న నేను రాజకీయాల నుండి తప్పుకుంటానని అలా రాకపోతే మీ ఎమ్మెల్యే మల్లారెడ్డితో రాజీనామా చేయిస్తారా అని సవాలు విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయం కృషితో కష్టపడి ఉన్నత స్థాయికి వచ్చిన వ్యక్తి అని మీ లాగా చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకునే రకం కాదని రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే ముందు వొళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సూచించారు.




# జూన్‌లో భారతీయుడు 2

కథానాయకుడిగా కమల్‌హాసన్‌కీ, దర్శకుడిగా శంకర్‌కీ మరిచిపోలేని జ్ఞాపకంగా నిలిచిన సినిమా 'భారతీయుడు'. 28ఏళ్ల క్రితమే ఇది పాన్ ఇండియా హిట్. విడుదలైన అన్ని భాషల్లో విజయఢంకా మోగించిన ఈ సినిమాకు సీక్వెల్ అంటే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అందుకే 'ఇండియన్ 2' కోసం అన్ని వయసులవారూ, అన్ని వర్గాల వారూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం సినిమా ప్రోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ నెలాఖరున ట్రైలర్‌ను, జూన్‌లో సినిమాను పాన్ వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఇతర భాషల్లో 'ఇండియన్ 2'గా విడుదల కానున్న ఈ చిత్రాన్ని తెలుగు మాత్రం 'భారతీయుడు 2' పేరుతోనే విడుదల చేస్తున్నామని నిర్మాతల్లో ఒకరైన లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ తెలిపారు. సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్‌ప్రీత్‌సింగ్, ప్రియా భవానీ, శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహా తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రవివర్మన్, సంగీతం: అనిరుద్ రవిచంద్రన్, ఎడిటింగ్: ఏ.శ్రీకర్‌ప్రసాద్, నిర్మాణం: లైకా ప్రొడక్షన్స్, రెడ్ జైంట్ మూవీస్. నిర్మాతలు: సుభాస్కరన్, జి.కె.ఎం.తమిళ్‌కుమరన్.



## థ్యాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నా..

ఉద్వేగాల్ని మనసులోనే దాచుకుని గుంభనంగా ఉండటం కొందరికి చేతకాదు. త్రిప్తి డిమ్రి ఆ తరహా వ్యక్తే. 'ఆనందమైనా, బాధైనా భావోద్వేగం ఏదైనా అస్సలు దాచుకోలేను' అంటున్నది ఈ అందాలభామ. ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్‌సింగ్ జీవితం ఆధారంగా రూపొంది, ఇటీవలే ఓటీటీలో విడుదలైన సినిమా 'అమర్‌సింగ్ చంకీల'. బాలీవుడ్ తారలకోసం ముంబాయిలోని ఓ థియేటర్‌లో ఈ సినిమాను ప్రదర్శించారు. సినిమా చూసిన తారలలో త్రిప్తి డిమ్రీ కూడా ఉంది. ఈ సినిమా చూసి ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయింది త్రిప్తి. 'చాలాకాలం తర్వాత నేను చూసిన ఉత్తమ సినిమా ఇది. దర్శకుడు ఇంతియాజ్ అలీని థ్యాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నాను. అమర్‌సింగ్‌గా దిల్జిత్ దొసాంజ్ జీవించాడు. అమర్‌జ్యోతిగా పరిణీతి అద్భుతం అనిపించారు. ఓ నిజాయితీగల కళాకారుడి అందమైన, హృదయ విదారకమైన ప్రయాణమే ఈ సినిమా. ప్రేక్షకుల్ని సినిమాలో మమేకమయ్యేలా చేసిన దర్శకుడికి మరోసారి థ్యాంక్స్ చెప్పుకుంటున్నాను.' అంటూ ఆనందం వ్యక్తం చేసింది త్రిప్తి డిమ్రీ.



# హారర్‌కి అందం తోడైతే!?

హారర్ కామెడీ సినిమాలు తీయడంలో దర్శకుడు సుందర్.సి.ది ప్రత్యేకశైలి. తమిళంలో ఆయన దర్శకత్వంలో రూపొందిన 'అరణ్మనై' ఫ్రాంఛైజ్ ప్రేక్షకులను విపరీతంగా కట్టుకుంది. ఈ ఫ్రాంఛైజ్‌లో నాలుగో సినిమా 'అరణ్మనై 4' ఈ నెల 26న థియేటర్లలో విడుదల కానుంది. తెలుగులో 'బాక్' అనే పేరుతో విడుదల చేస్తున్నారు నిర్మాతలు ఖుష్బు సుందర్, ఏసీఎస్ కుమార్. సుందర్.సి. హీరోగా నటించి, దర్శకత్వం వహించిన ఈ సినిమాలో తమన్నా, రాశీఖన్నా కథానాయికలు. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలో 'పంచుకో..' అటూ సాగే ఓ గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. సాహితీ రాసిన ఈ గీతాన్ని హిపాప్ తమిళా స్వరపరచగా, రాఘవి హస్కీ వాయిస్‌లో ఆలపించారు. ఈ పాటకు చెందిన వీడియో గురించి మేకర్స్ చెబుతూ 'తమన్నా, రాశీఖన్నాల గ్లామర్ ఈ పాటకు మరింత అందాన్ని తెచ్చింది. వారి గ్రేస్‌ఫుల్ మూమెంట్స్ యువతరాన్ని విశేషంగా ఆకట్టుకుంటాయి. ట్రెండీ లుక్‌లో ఇద్దరూ అదరగొట్టేశారు. కథలోని కొన్ని ఎక్సయింటింగ్ సన్నివేశాలను కూడా ఇందులో కలపడంతో చూసినవారంతా బావుందని అభినందిస్తున్నారు' అని తెలిపారు. వెన్నెల కిశోర్, శ్రీనివాసులు, ఢిల్లీ గణేశ్, కోవై సరళ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఇ.కృష్ణమూర్తి అకా కిచ్చ.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com